KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 148 | సోమవారం 28 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

## బాధితులకు న్యాయం జరుగుతుందని నేను హామీ ఇస్తున్నా..

● మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగించిన మోడీ ● పహల్గాం ఉగ్రవాద దాడిపై స్పందించిన ప్రధాని ● ఉగ్రవాదులు పిరికితనాన్ని ప్రదర్శించారు ● ప్రతి భారతీయుడు కోపంతో మండిపోతున్నారు ● బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుంది ● ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు


2 లో

పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సంతాపం వ్యక్తం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. తన హృదయం చాలా విచారంగా ఉందని.. ప్రతి భారతీయుడు కోపంతో మండిపోతున్నారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగించారు. పహల్గాంలో ఉగ్రవాదులు పిరికితనాన్ని ప్రదర్శించారని విమర్శించారు. శత్రువులకు దేశ అభివృద్ధి నచ్చడం లేదని.. దాడి చేసిన ఉగ్రవాదులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచం మొత్తం భారత్‌కు అండగా నిలిచిందని.. పహల్గాం బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని భారోసా ఇచ్చారు. "కశ్మీర్‌లో శాంతి తిరిగి నెలకొంటోంది. ప్రజాస్వామ్యం బలపడుతోంది. పర్యటకుల సంఖ్య పెరుగుతోంది. శత్రువులకు ఇది నచ్చడం లేదు. ఉగ్రవాద నాయకులు కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలని కోరుకుంటున్నారు. అందుకే ఇన్ని కుట్రలు పన్నుతున్నారు. ఈ తరుణంలో మన సంకల్పాన్ని బలోపేతం చేసుకోవాలి.

## మా వాళ్లు కరెక్ట్‌గా లేకే అధికారంలోకి రాలేదు : రాజాసింగ్


2 లో

## కేసీఆర్ ప్రసంగం కొత్త సీసాలో పాత సారాలా ఉంది : ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్


2 లో



2 లో

● కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఫెయిల్ ● డ్యాన్స్‌లు చేసి హామీలు ఇచ్చారు.. ● కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను సాధించుకున్నాం ● ఆశపడి.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు.. ● ఇక నుంచి నేను కూడా ఊరుకోను.. ● ఆపరేషన్ కగార్ వెంటనే ఆపేయాలి..

### బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఫెయిల్ అయ్యిందని.. ఏడాదిన్నర పాలనలో ఏం చేశారంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు నిలదీశారు. సంచులు నింపుడు.. మోయడంలోనే కాంగ్రెస్ పాస్ అయ్యిందంటూ మండిపడ్డారు. వరంగల్ శివారులోని ఎల్కతుర్తిలో 'రజతోత్సవ సభ'పేరిట నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఒక్కడిగా బయల్దేరి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టానని.. 25 ఏళ్లనాడు గులాబీ జెండా ఎగరేశాం.. ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం.. అందరూ అశ్చరపోయేలా పదేళ్లపాటు తెలంగాణను పాలించామని కేసీఆర్ అన్నారు.

**తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే**

"తెలంగాణ ఉద్యమం నుంచి వెనక్కిపోతే నన్ను రాళ్లతో కొట్టి చంపమని చెప్పా. ఆనాడు పదవుల కోసం టీడీపీ, కాంగ్రెస్ వాళ్లు.. పెదవులు మూశారు. బీఆర్ఎస్ నేతలు పదవులను త్యాగం చేశారు. ఆనాడైనా ఈనాడైనా తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే. ప్రజలు ప్రాణం పోసి ఊపిరి ఊదితే అద్భుతమైన ఉద్యమాన్ని నిర్మించాం. బలవంతంగా ఆనాడు తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేసింది కాంగ్రెస్సే. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను సాధించుకున్నాం. నేను ఆమరణ దీక్షకు దిగితే కాంగ్రెస్ దిగవచ్చి తెలంగాణపై ప్రకటన చేసింది" అని కేసీఆర్ గుర్తు చేశారు.

**డ్యాన్స్‌లు చేసి హామీలు ఇచ్చారు..**

"పదేళ్ల పాలనలో తెలంగాణను అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపాం. తెలంగాణ అంటే ఒక్కప్పుడు వెనకబడిన ప్రాంతం. మన పాలనలో రూ.90 వేలు ఉన్న తలసరి ఆదాయం మూడున్నర లక్షలకు పెంచుకున్నాం. మూడేళ్లలో కాళేశ్వరం కట్టుకున్నాం. పడావు భూములను పంటపొలాలుగా మార్చుకున్నాం. పంజాబ్‌ను తలదన్నే పంటలను పండించుకున్నాం. రైతాంగాన్ని కడుపులో పెట్టి చూసుకున్నాం. గోల్‌మాల్ చేయడంలో అబద్ధాలను చెప్పడంలో కాంగ్రెస్‌ను మించినవారు లేరు. మాట్లాడితే కేసీఆర్‌పై నిందులు వేస్తున్నారు. ఇక్కడ ఉన్నవాళ్లు చాలరని.. ఢిల్లీ నుంచి గాంధీలు వచ్చి డ్యాన్స్‌లు చేసి హామీలు ఇచ్చారు" అంటూ కేసీఆర్ మండిపడ్డారు.

**ఆశపడి.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు..**

"కల్యాణ లక్ష్మికి కేసీఆర్ లక్ష రూపాయలే ఇస్తున్నారు.. మేము వస్తే తులం బంగారం కూడా ఇస్తామన్నారు. పెన్షన్లు పెంచుతామన్నారు.. స్కూటీలు కొనిస్తామన్నారు.. జాబ్ కార్డులు ఇస్తామన్నారు.. ఇచ్చారా?. ఇప్పుడు ఆర్థిక మంత్రిగా ఉన్న ఆయన.. ఎన్ని హామీలైనా అమలు చేసి చూపిస్తామన్నారు.

## సీఎం రేవంత్‌తో శాంతి చర్చల కమిటీ నేతల సమావేశం


2 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శాంతి చర్చల కమిటీ నేతలు సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ తో వారు భేటీ అయ్యారు. సీఎం రేవంత్ తో బేటీ అయిన వారిలో జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గా ప్రసాద్, జంపన్న, రవిచందర్ లు ఉన్నారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులపై కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎం రేవంత్ ను వారు కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్ కు వినతి పత్రం అందజేశారు శాంతి చర్చల కమిటీ నేతలు.మంత్రులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటాం అన్నారు .

దీనిపై సీఎం రేవంత్ వారితో మాట్లాడుతూ.. 'నక్సలిజాన్ని మా ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుంది తప్ప శాంతి భద్రతల అంశంగా పరిగణించదు. గతంలో నక్సలైట్ల తో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉంది.ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు , సూచనలు తీసుకుంటాం. మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటాం' అని తెలిపారు.

## దక్షిణాదిలో కూడా బీజేపీ జెండా ఎగరేస్తాం!


2 లో

● మేధావుల సదస్సులో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ● 2014లో మోడీ ప్రధాని అయినపుడు అంబేద్కర్‌ను స్మరించుకున్నారు ● అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం బీజేపీ

## తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా?


**- మంత్రి పొంగులేటి**


2 లో

కేసీఆర్ మనసంతా విషాన్ని నింపుకొని ప్రసంగించారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఎల్కతుర్తిలో కేసీఆర్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ మంత్రులు కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర అప్పుల అంశాన్ని కేసీఆర్ ఎందుకు ప్రస్తావించలేదంటూ పొంగులేటి ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను కేసీఆర్ విలన్‌లా చూపిస్తూ మాట్లాడారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా?. కేసీఆర్ మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తాం. అభివృద్ధి, సంక్షేమాన్ని సమంగా ముందుకు తీసుకెళ్తున్నాం" అని పొంగులేటి చెప్పుకొచ్చారు.


## నేటిమాట

అందరితో మర్యాదగా ఉండు,
కొందరితో సన్నిహితంగా ఉండు,
ఎవరికీ శత్రువు కావద్దు.



-బెంజిమన్ ఫ్రాంక్లిన్

## కర్రెగుట్ట కూంబింగ్ లో బిగ్ ట్విస్ట్..


2 లో

గత ఆరు రోజులుగా కర్రె గుట్టలలో భద్రతా బలగాలు కూబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి.. ఈ ఆపరేషన్ లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజాపూర్, తెలంగాణ సరిహద్దు కర్రె గుట్టలలో భారీ సొరంగాన్ని భద్రతా బలగాలు గుర్తించారు. ఈ సొరంగంలో ఒక ప్రాంతం నుంచి మరో మార్గం ద్వారా బయటికి వెళ్లేందుకు వీలుగా ఉందని భద్రతాదళాలు చెబుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఈ సొరంగాన్ని స్థావరంగా చేసుకొని మావోయిస్టులు దాడులకు తెగబడ్డారని పేర్కొన్నాయి. అయితే, ఈ సొరంగంలో సరైన గాలి నీరు వాతావరణం ఉంది.. అంతే కాకుండా ఇక్కడ విశాలమైన ప్రాంతం కూడా ఉందన్నారు.

## తెలంగాణ కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు.. భారీగా ఐఏఎస్ ల బదిలీ


2 లో

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది.

## కేసీఆర్ అనగానే కాంగ్రెస్ నాయకులకు వణుకు మొదలైంది..

**హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు**


2 లో

బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను బీఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం అయ్యిందని ట్విట్టర్ వేదికగా చెప్పుకొచ్చిన హరీష్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వం పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉదయం నుండి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే

మొదటి పేజీ తరువాయి

లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఉన్న దేవుళ్ల అందరిపైనా ఒట్లు వేశారు. మహిళలే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వద్దని అంటున్నారు. ఆశపడి.. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుట్టడం లేదని.. ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు.. పరిపాలన చేయడం రాక రాష్ట్రాన్ని ఆగమాగం చేశారు. తెలంగాణను నంబర్‌వన్ స్థానంలో నిలబెడితే.. ఇప్పుడు 14వ స్థానానికి తీసుకెళ్లిపోయారు. హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లు కూలగొడుతున్నారు” అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేవారు.

ఇక నుంచి నేను కూడా ఊరుకోను..

యూనివర్శిటీ భూములను ఎవరైనా అమ్ముతారా?. కేసీఆర్ కిట్స్‌ను ఎందుకు బంద్ చేశారు? ఎవరైనా వాటిని ఆపుతారా?. ఇవాళ హైదరాబాద్ యూనివర్శిటీ రేపు ఉస్మానియా యూనివర్శిటీ అమ్మేస్తారు. వైఎస్సార్ తెచ్చిన ఆరోగ్యశ్రీని కొనసాగించాలని చెప్పాను. ఆరోగ్యశ్రీ పథకం మంచిది.. కొనసాగించాలని నేను సీఎం అయ్యాక చెప్పాను. ఇప్పుడున్న సీఎం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. ఇక నుంచి నేను కూడా ఊరుకోను. ఎక్కడ ఎవరు బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టినా న్యాయస్థానాల్లో పోరాడదాం. కమీషన్లు అడుతున్నారని కాంట్రాక్టర్లు అంటున్నారు. ఈ సోది కబుర్లు వినడానికి నేను అసెంబ్లీకి రావాలా?” అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

ఆపరేషన్ కగార్ వెంటనే ఆపేయాలి..

ఆపరేషన్ కగార్ వెంటనే ఆపేయాలి. మావోయిస్టులతో చర్చలు జరపాలి. మావోయిస్టులను ఏరిపారేస్తామనడం సరికాదు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదు. బీఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా ఉండాలి. తెలంగాణను మళ్లీ అద్భుతంగా చేసుకుందాం. ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన మాకు లేదు. కాంగ్రెస్ సంగతేంటో ప్రజలే తేలుస్తారు. పోలీసులు ఎందుకు అత్యుత్సాహం చేస్తున్నారు. పోలీసులు డైరీల్లో రాసుకోండి. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. బీఆర్ఎస్ రాకుండా ఎవరు కూడా ఆపలేరు. పోలీసులకు రాజకీయాలు ఎందుకు?. మీ డ్యూటీ మీరు చేయండి” అంటూ కేసీఆర్ హెచ్చరించారు.

# సీఎం రేవంత్‌తో శాంతి చర్చల కమిటీ నేతల సమావేశం

మొదటి పేజీ తరువాయి

కాగా, తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగుతోంది. ఐదో రోజు కూంబింగ్‌లో భాగంగా మావోయిస్టులకు భారీ షాక్ తగిలింది. భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఛత్తీస్‌గఢ్‌వైపు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తెలుస్తోంది.

గత కొంతకాలం నుంచి మావోయిస్టుల, కేంద్ర ప్రభుత్వం మధ్య శాంతి చర్చలు జరగాలనే డిమాండ్ వినిపిస్తోంది. దీనికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి మావోయిస్టులో శాంతి చర్చలు జరపాలని ఏఐటీయూసీ కోరుతోంది. కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులు శాంతి చర్చలు జరుపుకోవాలని భేషరతుగా ఎదురు కాల్పులు విరమించుకోవాలనేది శాంతి చర్చల కమిటీ నేతల విన్నపం. అయితే తాజాగా మావోయిస్టులు.. ఈ మేరకు లేఖ రాశారు. తమతో శాంతి చర్చలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. అయితే ఈ లేఖ రాసిన మరుసటి రోజు భారీ సంఖ్యలో మావోయిస్టులు ఎదురుకాల్పుల్లో మృతి చెందారు.

# కర్రెగుట్ట కూంబింగ్ లో బిగ్ ట్విస్ట్..

గత ఆరు రోజులుగా కర్రె గుట్టలలో భద్రతా బలగాలు కూబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి.. ఈ ఆపరేషన్ లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజాపూర్, తెలంగాణ సరిహద్దు కర్రె గుట్టలలో భారీ సొరంగాన్ని భద్రతా బలగాలు గుర్తించారు. ఈ సొరంగంలో ఒక ప్రాంతం నుంచి మరో మార్గం ద్వారా బయటికి వెళ్లేందుకు వీలుగా ఉందని భద్రతాదళాలు చెబుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఈ సొరంగాన్ని స్థావరంగా చేసుకొని మావోయిస్టులు దాడులకు తెగబడ్డారని పేర్కొన్నాయి. అయితే, ఈ సొరంగంలో సరైన గాలి నీరు వాతావరణం ఉంది.. అంతే కాకుండా ఇక్కడ విశాలమైన ప్రాంతం కూడా ఉందన్నారు. ఈ సొరంగంలో 1000 మంది పట్టేంత స్థలం ఉందని అధికారులు వెల్లడించారు..

కాగా, కర్రెగుట్ట కొండల్లో నక్సలైట్లపై కొనసాగుతున్న ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీ విజయం సాధించాయి. ఎండ వేడిమి, 45 డిగ్రీల ఉష్ణోగ్రతల మధ్య శ్రమించి.. ఎట్టకేలకు వారి స్థావరానికి చేరుకోగలిగారు. అయితే భద్రతా దళాలు అక్కడికి చేరుకోకముందే మావోయిస్టులు తమ స్థావరాన్ని మార్చుకున్నట్లు సమాచారం. ఎందుకంటే ఇక్కడ వారు ఉన్నట్టు ఆనవాళ్లు దొరికాయి. ఈ గుహలో చాలా రోజుల పాటు వెయ్యి మందికి పైగా ఆశ్రయం పొందవచ్చని చెప్పుకొచ్చారు. ఈ సొరంగానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను చిత్రీకరించారు.

ఇక, పెద్ద సంఖ్యలో మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్ బారిన పడుతున్నారు. ఈ కూంబింగ్ ప్రారంభమైనప్పటి నుంచి నక్సలైట్లు ఆహారం, మంచి నీటి కోసం వెంపర్లాడినట్లు తెలుస్తుంది. నక్సలైట్లు తమను తాము సురక్షితంగా ఉంచుకోవడానికి సుమారు 4 నెలల పాటు రేషన్‌తో కర్రెగుట్ట కొండలలో క్యాంప్ ఏర్పాటు చేసుకున్నప్పటికీ.. భద్రతా బలగాలు కర్రెగుట్టను చుట్టుముట్టడంతో.. ఆ రేషన్ కూడా వారికి ఉపయోగపడలేదు.. కొండలపై నుంచి దిగితే సైనికుల తూటాలకు బలి అవుతారనీ, భయంతో కొండలపైనే ఎక్కువ కాలం దాక్కుని ఉంటే డీహైడ్రేషన్ వల్ల చనిపోతామనే భయం వారిని వెంటాడుతుంది. మరోవైపు, నక్సలైట్లు దాక్కున్న కొండలను మొత్తం స్వాధీనం చేసుకునే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని భద్రతా దళాలు పట్టుదలతో ఉన్నాయి. ఇక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు చొరవ చూపాలంటూ ఇటీవల నక్సలైట్లు ప్రెస్ నోట్ విడుదల చేశారు.

అయితే, మోస్ట్ వాంటేడ్ మావోయిస్టులు కోట్లాది రూపాయల రివార్డు ఉన్న వాళ్లందరు కర్రెగుట్టల్లో తలదాచుకుంటున్నారని భద్రతా దళాలు చెబుతున్నాయి. కాగా, 160 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న కర్రెగుట్టలను స్వాధీనం చేసుకునేందుకు భద్రత బలగాలు హెలికాప్టర్ ను ఉపయోగించి దాడులు చేస్తున్నాయి. ఇప్పటికే 40 మంది మావోయిస్టు చనిపోయినట్లు సమాచారం వస్తున్నప్పటికీ దానిని ఇప్పటి వరకు భద్రతా బలగాలు అధికారికంగా ధృవీకరించలేదు.

# ప్రతి పౌరుడు గర్వపడేలా ప్రజా రాజధానిని నిర్మిస్తాం: చంద్రబాబు

ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లపై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక, పార్కింగ్ సహా వివిధ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ‘మన అమరావతి– మన రాజధాని’ ప్రతి ఒక్కరి నినాదం కావాలన్నారు. కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సీఎం గురువారం ఆహ్వానం పలకనున్నారు. మరోవైపు సభకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. వేసవి దృష్ట్యా మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది వచ్చే అవకాశముందని సీఎం చెప్పారు. భవిష్యత్ తరాల కోసం రాజధాని నిర్మాణం చేపడుతున్నామన్న ఆయన.. అమరావతి నిర్మాణ పునఃప్రారంభంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. “ ప్రతి పౌరుడు గర్వపడేలా ప్రజా రాజధానిని నిర్మిస్తాం. అమరావతి నిర్మాణం రాష్ట్రానికి నవోదయం. రాష్ట్ర చరిత్రలో మే 2 గొప్ప మలుపు అవుతుంది. అమరావతిని దెబ్బతీయాలని గత ప్రభుత్వం అనేక కుట్రలు, దాడులు చేసింది. అనేక సవాళ్లు, కష్టాలను తట్టుకొని అమరావతి నిలబడింది. అద్భుత రాజధాని నిర్మించి.. విధ్వంసకారులకు గట్టి సమాధానం ఇస్తాం. అమరావతి.. ఏపీ ప్రజల ఆత్మగౌరవం, ఆకాంక్ష. ప్రధాని మోదీ కూడా రాజధాని నిర్మాణంపై ఆసక్తితో ఉన్నారు. ప్రధానితో జరిగిన భేటీలో పలు సూచనలు చేశారు.” అని చంద్రబాబు అన్నారు.

# మా వాళ్లు కరెక్ట్‌గా లేకే అధికారంలోకి రాలేదు: రాజాసింగ్

గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ వాళ్లు కరెక్ట్ గా లేకే అధికారంలోకి రాలేదని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. అయితే వచ్చే ఎన్నికల్లో వచ్చేది మాత్రం కచ్చితంగా బీజేపీనేనని ధీమా వ్యక్తం చేశారు. ఎల్కతుర్తి సభలో కేసీఆర్ ప్రసంగించిన అనంతరం అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ కూడా స్పందించింది.

దీనిలో భాగంగా మాట్లాడిన రాజాసింగ్.. ‘ సభలో కేసీఆర్ ఆడిన ప్రతి మాట అబద్ధం. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రానికి పది లక్షల కోట్ల రూపాయిలు ఇచ్చింది. తెలంగాణ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరిగింది. కేసీఆర్ ఫాంహౌస్ లో మంచిగా ఉన్నారు. మీరు అక్కడ ఉంటేనే మంచిది. కేసీఆర్ రాష్ట్రాన్ని మత్తుగా మార్చారు. తెలంగాణ అంటే బార్ అండ్ రెస్టారెంట్ గా మార్చారు. తెలంగాణ రాష్ట్రం డబుల్ ఇంజిన్ సర్కారుతోనే జరుగుతుంది’ అని రాజాసింగ్ స్పష్టం చేశారు.

# కేసీఆర్ అనగానే కాంగ్రెస్ నాయకులకు వణుకు మొదలైంది.. హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

అలాగే రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయని, కేసీఆర్ వచ్చి నిలదీస్తడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టిందని వ్యాఖ్యానించారు. అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు అని, సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 10,15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చేశారని ఆరోపించారు. కరీంనగర్, సిద్దిపేట, హుస్నాబాద్, వరంగల్ సహా అన్ని దారుల్లో వచ్చే వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారని, ట్రాఫిక్ జాం పేరిట సాక్షాత్తు పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపారని అన్నారు.

ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల నుండి వచ్చే దాదాపు 1000 పైగా వాహనాలను హుస్నాబాద్ దాటిన తర్వాత కొత్తపల్లి నుండి యూటర్న్ చేసి తిరిగి సిద్ధిపేట వైపు మళ్ళించారని తెలిపారు. ఆర్టీవో అధికారులను అడుగడుగునా పెట్టి వాహనాలు చెక్ చేయించారని, స్కూల్ బస్సులు అద్దెకు ఇచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేశారని ఫైర్ అయ్యారు. అంతేగాక బీఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని దుష్టపన్నాగాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని, సహాయ నిరాకరణ చేసి సభను ఫెయిల్ చేసే కుట్ర చేసిందని మండిపడ్డారు. సభకు వచ్చే అన్ని రహదారులను దిగ్బంధం చేసి సంకుచిత బుద్ధిని మరోసారి కాంగ్రెస్ బయట పెట్టుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అయినా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారని, తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారని పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమే అంటూ ప్రజలను నమ్మించి నయవంచన చేసిన మీ మోసపూరిత వైఖరికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనదని హెచ్చరించారు. సభను విజయవంతం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, టీవీల్లో లక్షల సంఖ్యలో వీక్షించిన తెలంగాణ బిడ్డలకు మరొక్కసారి ధన్యవాదాలు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాసుకొచ్చారు.

# దక్షిణాదిలో కూడా బీజేపీ జెండా ఎగరేస్తాం!

ఒదక్షిణాది ప్రజలకు మేలు చేస్తాం అని, ప్రజల హృదయాలలో చోటు సంపాదించి ఇక్కడ కూడా జెండా ఎగరేస్తాం అని కేంద్రమంత్రి కమ్ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులలో అధికారంలోకి వస్తామన్నారు. దక్షిణ భారతదేశానికి ప్రధాని మోడీ నేతృత్వంలో ఎలాంటి అన్యాయం జరగదన్నారు. ప్రధాని మోడీ పేద కుటుంబం నుంచి వచ్చారని.. పేద ప్రజల గుండె చప్పుడు ఆయనకు తెలుస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మన్ కీ బాత్ పూర్తయిన అనంతరం మేధావుల సదస్సు ప్రారభమైంది. ఈ సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు.

మేధావుల సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ%ö% ‘రాజ్యాగ రూపశిల్పిగా ఉన్నా సంతోషం లేదని డా.బీఆర్ అంబేద్కర్ అన్నారు. దేశం కులం, మతం పేరిట విడిపోవాలని అంబేద్కర్ కోరుకోలేదు. ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ప్రయత్నించారు. 2014లో నరేంద్ర మోడీ ప్రధాని అయినపుడు పార్లమెంటు గడపకు శిరసు వంచి నమస్కరించారు, అంబేద్కర్‌ను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే బీజేపీ ప్రభుత్వం పాలన చేస్తోంది. ముంబైలో అతిపెద్ద విగ్రహం బీజేపీ నిర్మించబోతోంది. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం పెట్టారు మోడీ. బ్రతికున్న వాళ్ళందరికీ భారతరత్న ఇచ్చింది కాంగ్రెస్. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం మాత్రమే’ అని అన్నారు.

‘భారతదేశం అనగానే మోడీ కంట్రీ అని అన్ని దేశాలూ అంటున్నాయి. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులలో అధికారంలోకి వస్తాం. దక్షిణ భారతదేశానికి మోడీ నేతృత్వంలో ఎలాంటి అన్యాయం జరగదు. దక్షిణాది ప్రజలకు మేలు చేస్తాం.. ప్రజల హృదయాలలో చోటు సంపాదించి ఇక్కడ కూడా జెండా ఎగరేస్తాం. అంబేద్కర్ స్మారక కేంద్రం ఏర్పాటు చేసింది బీజేపీ. 12 కోట్ల టాయిలెట్లు పేద ప్రజల కోసం నిర్మాణం చేశారు మోడీ. ఆయుష్మాన్ భారత్ పేరిట ఒక రక్షణ కల్పించారు మోడీ. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడే రిలయన్స్, అదానీ, టాటా వచ్చారు. ఆ ముగ్గురి చేతిలో దేశ సంపద ఉందంటాడు రాహుల్ గాంధీ. 75 సంవత్సరాలు దాటిన పెద్దలకు ఉచితంగా ఆయుష్మాన్ భారత్ ఇచ్చారు మోడీ. పేద ప్రజల గుండె చప్పుడు నరేంద్ర మోడీకి తెలుస్తుంది. మోడీ పేద కుటుంబం నుంచీ వచ్చారు.. ఆయన తాతా, నానమ్మ రాజకీయ నాయకులు కాదు. మోడీ గుజరాత్ సీఎం అయ్యాక అభివృద్ధి గురించి మిగతా సీఎంలు తెలుసుకున్నారు. మొదటిసారి మోడీ ప్రధాని అయ్యాక రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీ వచ్చింది. కాంగ్రెస్, కమ్యూనిస్టులు బీజేపీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. భారతదేశాన్ని విశ్వగురుగా తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు మోడీ’ అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ప్రపంచం మొత్తం భారత్ వైపే.. బాధితులకు న్యాయం జరుగుతుందని నేను హామీ ఇస్తున్నా..

మొదటి పేజీ తరువాయి

పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సంతాపం వ్యక్తం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. తన హృదయం చాలా విచారంగా ఉందని.. ప్రతి భారతీయుడు కోపంతో మండిపోతున్నారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగించారు. పహల్గాంలో ఉగ్రవాదులు పిరికితనాన్ని ప్రదర్శించారని విమర్శించారు. శత్రువులకు దేశ అభివృద్ధి నచ్చడం లేదని.. దాడి చేసిన ఉగ్రవాదులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచం మొత్తం భారత్‌కు అండగా నిలిచిందని.. పహల్గాం బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. “కశ్మీర్‌లో శాంతి తిరిగి నెలకొంటోంది. ప్రజాస్వామ్యం బలపడుతోంది. పర్యటకుల సంఖ్య పెరుగుతోంది. శత్రువులకు ఇది నచ్చడం లేదు. ఉగ్రవాద నాయకులు కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలని కోరుకుంటున్నారు. అందుకే ఇన్ని కుట్రలు పన్నుతున్నారు. ఈ తరుణంలో మన సంకల్పాన్ని బలోపేతం చేసుకోవాలి. ఈ సవాలును ధీటుగా ఎదుర్కోవాలి. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని నేను హామీ ఇస్తున్నాను. దాడికి పాల్పడిన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధిస్తాం.” అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. అనంతరం.. ఇస్రో మాజీ చీఫ్, శాస్త్రవేత్త కె. కస్తూరిరంగన్ కు ప్రధాని నరేంద్ర మోడీ నివాళులర్పించారు. కస్తూరిరంగన్ తన జీవితాంతం నిస్వార్థంగా దేశానికి సేవ చేశారని కొనియాడారు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మర్చిపోలేమని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా?: మంత్రి పొంగులేటి

కేసీఆర్ మనసంతా విషాన్ని నింపుకొని ప్రసంగించారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఎల్కతుర్తిలో కేసీఆర్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ మంత్రులు కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర అప్పుల అంశాన్ని కేసీఆర్ ఎందుకు ప్రస్తావించలేదంటూ పొంగులేటి ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను కేసీఆర్ విలన్‌లా చూపిస్తూ మాట్లాడారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా?. కేసీఆర్ మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తాం. అభివృద్ధి, సంక్షేమాన్ని సమంగా ముందుకు తీసుకెళ్తున్నాం” అని పొంగులేటి చెప్పుకొచ్చారు.

“కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో అసెంబ్లీకి ఎప్పుడూ రాలేదు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కాళ్లు మొక్కిన విషయం గుర్తుకు లేదా?. దొరపాలన చేసింది మీరు కాదా?. బీఆర్ఎస్‌కు రెండుసార్లు అధికారం ఇస్తే ఏం చేశారో ప్రజలకు తెలుసు. కేసీఆర్ కావాలనే కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. కేసీఆర్ వల్ల ధనిక తెలంగాణ.. అప్పుల రాష్ట్రంగా మారింది. వరి వస్తే ఉరి అన్నది మీరు కాదా?. సర్పంచ్‌లకు బకాయిలు పెట్టింది మీరు కాదా?” అంటూ పొంగులేటి ప్రశ్నాస్త్రాలు సంధించారు.

‘అధికారం కోసం కేసీఆర్ పగటి కలలు కంటున్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదు. కేసీఆర్ పదేళ్లలో కలిపి లక్ష ఇళ్లు కూడా ఇవ్వలేదు. మేం నాలుగున్నర లక్షల ఇళ్లు కట్టిస్తున్నాం.” అని పొంగులేటి పేర్కొన్నారు.

# కేసీఆర్ ప్రసంగం కొత్త సీసాలో పాత సారాలా ఉంది: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగం కొత్త సీసాలో పాత సారా మాదిరిగా ఉందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. కేసీఆర్ అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ ఎక్కడికో తీసుకుపోయిందని చెబుతున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణ ప్రజలను దోచుకుందని విమర్శించారు. రైతు రుణ మాఫీ, ఉచిత కరెంటు, ఉచిత బస్సు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు మీ కళ్లకు కనిపించడం లేదంటూ మండిపడ్డారు. ప్రత్యేకించి బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేశామని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా పేదలకు సన్న బియ్యం ఇస్తుంటే దాని మీద మాట్లాడరని అన్నారు.

బీఆర్ఎస్ చేసిన ఆర్థిక విధ్వంసాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరి చేస్తోందని అద్దంకి చెప్పుకొచ్చారు. రెండు మూడు అంశాలు ముందు పెట్టి అమలయ్యాయా? అని ప్రశ్నిస్తే అక్కడ ఉండేది మీ మనుషులే కాబట్టి అయ్యాయి అని ఎందుకు చెబుతారన్నారు. దమ్ముంటే ఉచితబస్సు ఇవ్వడం తప్పని చెప్పాలని, ఉచిత గ్యాస్ ఇవ్వడం తప్పని చెప్పాలని అన్నారు. స్వయం డబ్బా తప్ప కేసీఆర్ స్పీచ్‌లో ఏమీ లేదని విమర్శించారు. మీ స్పీచ్ హింసరాజ్ మాదిరిగా ఉందని అన్నారు. అంతర్జాతీయ సమాజం రేవంత్ రెడ్డిని పొగుడుతున్న తీరు మీకు అర్థం అవ్వట్లేదా అని ప్రశ్నించారు. బీజేపీని ఏదో కావాలని తిట్టినట్టు తిట్టినా మీరంతా ఒకటేనని అర్థమైందని మండిపడ్డారు

# తెలంగాణ కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు.. భారీగా ఐఏఎస్ ల బదిలీ

సీనియారిటీ జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో

మొదటి పేజీ తరువాయి

ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈయన 2014 నుంచి ఆర్థికశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడం, కేంద్ర నుంచి నిధులు రాబట్టడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఇతర అవసరాల దృష్ట్యా ఆయన్ని సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

మరోవైపు, రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్ – శశాంక్ గోయల్

ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవో– జయేశ్ రంజన్

పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్యకార్యదర్శి– సంజయ్ కుమార్

ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ – స్మితా సబర్వాల్

కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ – దానకిశోర్

పట్టణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి (హెచ్ఎండీఏ వెలుపల)– టీకే శ్రీదేవి

పట్టణాభివృద్ధి కార్యదర్శి (హెచ్ఎండీఏ పరిధి) – ఇలంబర్తి

జీహెచ్ఎంసీ కమిషనర్ – ఆర్వీ కర్ణన్

ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ – కె.శశాంక

జెన్‌కో సీఎండీ – ఎస్. హరీశ్

రాష్ట్రమానవ హక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవో – నిఖిల

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ – సంగీతం సత్యనారాయణ

దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవో – ఎస్. వెంకటరావు

సెర్ప్ అదనపు సీఈవో – పి. కాత్యాయనీదేవి

ఇండస్ట్రీ, ఇన్వెస్టిమెంట్ సెల్ అదనపు సీఈవో – ఈవీ నర్సింహారెడ్డి

జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ – హేమంత్‌సహదేవ్ రావు


టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ – ఫణీంద్రారెడ్డి

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ – కధిరవన్

హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) – విద్యాసాగర్

హెచ్ఎండీఏ సెక్రటరీ – ఉపేందర్ రెడ్డి

# ప్రతి పౌరుడు గర్వపడేలా ప్రజా రాజధానిని నిర్మిస్తాం: చంద్రబాబు



ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లపై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక, పార్కింగ్ సహా వివిధ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ‘మన అమరావతి– మన రాజధాని’ ప్రతి ఒక్కరి నినాదం కావాలన్నారు. కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సీఎం గురువారం ఆహ్వానం పలకనున్నారు. మరోవైపు సభకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. వేసవి దృష్ట్యా మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది వచ్చే అవకాశముందని సీఎం చెప్పారు. భవిష్యత్ తరాల కోసం రాజధాని నిర్మాణం చేపడుతున్నామన్న ఆయన.. అమరావతి నిర్మాణ పునఃప్రారంభంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. “ ప్రతి పౌరుడు గర్వపడేలా ప్రజా రాజధానిని నిర్మిస్తాం. అమరావతి నిర్మాణం రాష్ట్రానికి నవోదయం. రాష్ట్ర చరిత్రలో మే 2 గొప్ప మలుపు అవుతుంది. అమరావతిని దెబ్బతీయాలని గత ప్రభుత్వం అనేక కుట్రలు, దాడులు చేసింది. అనేక సవాళ్లు, కష్టాలను తట్టుకొని అమరావతి నిలబడింది. అద్భుత రాజధాని నిర్మించి.. విధ్వంసకారులకు గట్టి సమాధానం ఇస్తాం. అమరావతి.. ఏపీ ప్రజల ఆత్మగౌరవం, ఆకాంక్ష. ప్రధాని మోదీ కూడా రాజధాని నిర్మాణంపై ఆసక్తితో ఉన్నారు. ప్రధానితో జరిగిన భేటీలో పలు సూచనలు చేశారు.” అని చంద్రబాబు అన్నారు.

క్రాంతి KR TV
epaper.krtvnews.com
# తెలంగాణ

## వరంగల్ కు భారీగా కదిలి వెళ్లిన గులాబి దండు




వాంకిడి, 27 ఏప్రిల్ ( క్రాంతిన్యూస్): వరంగల్ జిల్లా లో ఈ రోజు నిర్వహిస్తున్నా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ 25 ఏళ్ల పండుగకు ఆదివారం ఉదయం మండల పార్టీ అధ్యక్షులు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో గులభి నాయకుల దండు భారీ ఎత్తున కదిలి వెళ్ళిది. మండలం లోని 28 గ్రామ పంచాయతీల నుండి 35 సుమోలు, మండల కేంద్రం నుండి 10 సుమో లాల్లో పార్టీ నాయకులు తరలి వెళ్ళారు. వరంగల్ బహిరంగ సభ బయలు దేరే ముందు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తి బలంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెర వేర్చాలేదని దాంతో మండల ప్రజలు ,ముఖ్యంగా రైతులు ఆ పార్టీ పై వ్యతిరేకతతో తిరిగి బిఆర్ఎస్ కు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రజతోత్సవ సభకు వెళ్ళడానికి పోటీ పడి మరి వచ్చారని, 45 బండ్లతో పాటు ఇంకో 50 బండ్లు ఉన్న ప్రతి శ్రేణులు వరంగల్ బహిరంగ కు రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతతో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారీ మెజారిటీతో విజయం సాధించచనుందని ,పార్టీ మండల అధ్యక్షులు అజయ్ కుమార్ పెర్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మెన్ జాబురే పెంటూ, మాజీ సర్పంచ్ బండె తుకారాం, సీనియర్ నాయకులు అశోక్ మహుల్కర్, మాజీ ఎంపీటీసీ పెట్కూలే వినోద్, పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రాకేష్, తెలంగాణ జాగృతి మండల అధ్యక్షులు వీర్మిల్ల వినోద్, నాయకులు సోను, తులసిరాం, రాము, రవి, శ్రీకాంత్, రాజ్కుమార్, లతో పాటూ అందాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## లక్ష్మి ప్రసన్న చావుకు కారణమైన వారిపై చర్యలు తీసుకొని, ఆమే కుటుంబాన్ని ఆదుకోవాలని దళిత సంఘాల డిమాండ్



వాంకిడి,27 ఏప్రిల్ ( క్రాంతిన్యూస్): మంచిర్యాల్ లోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న లక్ష్మి ప్రసన్న శుక్రవారం ఉదయం చనిపోయినా అధికారులు స్పందించడం లేదని, ఆమె మృతిపై అనేక నుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసిన అధికారులు స్పందించడం లేదని వారు పేర్కొన్నారు. ఆమె మృతిపై విచారణ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నీ జేత్వాన్ బుద్ద విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు డిమాండ్ చేశారు. ఆమె అస్వస్థతకు గురైన వెంటనే సంభంధించిన అధికారులు సకాలంలో స్పందించలేదని, వెంటనే అధికలు స్పందించి ఉంటే లక్ష్మి ప్రసన్న బ్రతికేదని వారు పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం పోయిందని, ఎస్సి వసతి గృహాల్లో గాని, గురుకుల పాఠశాలల్లో సరియగు వసతులు కల్పించడంలో అధికారులు విఫలం చెందడంతో ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయి వారు అన్నారు. దళిత అమ్మాయిల పట్ల అధిలారు నిర్లక్షం వీడి సరైన వసతులు కల్పించక పోవడం వల్ల విద్యార్థినులు బలి అవుతున్నారని, గతంలో వాంకిడి మండల కేంద్రంలో నీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో సైతం ఇలాంటి మరణాలు సంభవించాయని, ఆది మరచిపోక ముందే ఈ రోజు మంచిర్యాల సాంఘిక సంక్షేమ శాఖ గురుకులలో డిగ్రీ కళాశాల విద్యార్థి మరణించడం అధికారుల నిర్లక్ష్యాన్ని నిదర్శనమని వారు పేర్కొన్నారు. నిరుపేద లక్ష్మి ప్రసన్న కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్, ఆర్గనైజర్ విజయ్ ఉప్రే , ఎస్ ఎస్ డి, బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం మనోజ్ (చింటూ), ఉప్రె.రోషన్, సురేందర్, రమేష్, జైపాల్, స్వాగథ్, ఛంద్రమని, ప్రశాంత్, ప్రకాష్, మారుతి తదితరులు పాల్గొన్నారు

## రాందేవ్ ఆసుపత్రి సేవలు అద్భుతం... కాంగ్రెస్ నేత శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి ప్రతినిధి,27 ఏప్రిల్ ( క్రాంతిన్యూస్): కూకట్ పల్లి ప్రాంతంలో రోగులకు విశేష సేవ అందిస్తున్న రాందేవ్ ఆసుపత్రి సేవలు అద్భుతం అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం రాందేవ్ ఆసుపత్రిలో మున్సిపల్ కార్మికుల మెగా వైద్య శిబిరం కార్యక్రమంలో స్కానింగ్ విభాగాన్ని శేరి సతీష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాందేవ్ ఆసుపత్రి రోగులకు సేవలు అందిస్తూనే సమాజానికి సేవలు అందిస్తున్నదన్నారు జర్నలిస్టులు, పోలీసులతో పాటు మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ద్వారా రోగాల నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. సమాజ హితానికి కృషి చేస్తున్న రాందేవ్ ఆసుపత్రి వైద్య సారధులు డాక్టర్ కమలాకర్ రావు, సీఈవో డాక్టర్ యోబు లతోపాటు వైద్య బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో మాజీ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ మేకల మైఖేల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్,కొమ్ము బాబు, రామకృష్ణారెడ్డి గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## మండల స్వర్ణకారుల దీక్షకు మద్దతు తెలిపిన టిఆర్ఎస్ మహిళలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు చింతోజి బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు మూడు రోజులుగా చేరాయి జగదంబ జ్యువెలర్స్ షాపును అనుమతులు రద్దు చేయాలని కోరుతూ జరుగుతున్నటువంటి స్వర్ణకారుల నిరాహార దీక్షకు ముస్తాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం సంపూర్ణ మద్దతు ప్రకటించింది సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న స్వర్ణకాలను ఉపాధికు కోల్పోకుండా జగదాంబ జ్యువెలరీ షాపును రద్దు చేయాలని మహిళలు డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన చల్లా..



పరకాల (నడికుడ,27 ఏప్రిల్ ( క్రాంతిన్యూస్): హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా శ్రీ సోదా రామకృష్ణ ఎన్నిక



పరకాల (ఏప్రిల్ 27 క్రాంతిన్యూస్): నిన్నటి రోజున మహారాష్ట్రలోని నాగపూర్ లో జరిగిన ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జాతీయస్థాయి ఎన్నికలు జరగగా ఈ ఎన్నికల్లో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా సోదా రామకృష్ణ వాల్మీకి గారు ఎన్నికైనారు. ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చరణ్ సింగ్ ఠాగూర్ గారికి, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ పర్ చా గారు, తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్‌లో ఏఐసిసి సెక్రటరీ పి. విశ్వనాథ్‌తో బుర్ర నాగరాజు గౌడ్ భేటీ

కరీంనగర్ క్రాంతిన్యూస్ పార్లమెంట్ పరిధిలోగల అసెంబ్లీ నియోజకవర్గ రివ్యూ మీటింగ్ లో భాగంగా కరీంనగర్ కు విచ్చేసిన ఏఐసిసి సెక్రటరీ మాజీ ఎంపీ శ్రీ పి విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కరీంనగర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ బుర్ర నాగరాజుగౌడ్ కలిసి వారికి గత పది సంవత్సరాల కాలంగా కాంగ్రెస్ పార్టీకి తను చేసిన సేవలను వివరించడం జరిగింది. అందుకుగాను వారు వివరంగా విని మరియు వారికి హామీ ఇవ్వడం జరిగింది కరీంనగర్ జిల్లాలో గాని రాష్ట్రంలో గాని ఏదైనా కార్పొరేషన్ లో బాధ్యతలు నామినేటెడ్ కల్పిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. అలాగని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి లోకల్ బాడీ ఎలక్షన్లో కూడా తన శక్తి మేరకు పనిచేయాలని పి విశ్వనాథన్ గారు సూచించడం జరిగింది అదేవిధంగా కరీంనగర్లో నెలకొన్న గ్రూప్ రాజకీయాలపై వారితో చర్చించి తెలపడం జరిగింది వారు హామీ ఇవ్వడం జరిగింది త్వరలో మరియు కొత్త జిల్లా అధ్యక్షుల్ని అదేవిధంగా సిటీ కాంగ్రెస్ అధ్యక్షుల్ని మరియు నియమించే అవకాశాలు ఉన్నాయని వారు తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ రేవంత్ అన్న సారథ్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని వారు నాకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది వారికి వారు నాకు అవకాశం ఇచ్చినందుకు వారికి రుణపడి ఉంటానని తెలియజేస్తూ ధన్యవాదాలు మీ బుర్ర నాగరాజు గౌడ్ కలవడం జరిగింది



## సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంతో రైతు కళ్ళలో ఆనందం

పరకాల (27 ఏప్రిల్ క్రాంతిన్యూస్: ఆదివారం సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో ఝాన్సీ లక్ష్మీబాయి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, సన్న వడ్లకు రూ 500 బోనస్ ఇవ్వడంతో రైతుల కళ్ళలో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. అలాగే చింతలపల్లి గ్రామానికి చెందిన రైతు ధరావత్ శ్రీనివాస్ కి 284 క్వింటాల సన్న వడ్లకు 1లక్ష 42 వేల రూపాయల బోనస్, బోడ నరసింహ 150 క్వింటాల సన్న వడ్లకు రూ 75వేల బోనస్ లభించడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## తిరుమలలో భక్తుల రద్దీ వేళ

# టీటీడీ కీలక నిర్ణయం..

### మే 1 నుంచి అమలు..



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి విచ్చేసే సామాన్య భక్తుల కోసం దృష్టిలో ఉంచుకుని.. వీఐపీ బ్రేక్ దర్శన సమయాల్లో మార్పులు చేసింది. ఈ కొత్త విధానం మే 1 నుంచి ప్రయోగాత్మకంగా అమలులోకి రానున్నట్టు టీటీడీ అధికారులు తెలిపారు.

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. నూతన షెడ్యూల్ ప్రకారం, మే 1వ తేదీ నుంచి వీఐపీ బ్రేక్ దర్శనాలను మార్నింగ్ 6 గంటల నుంచి ప్రారంభించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న సమయాన్ని ముందుకు జరపడంతో.. తర్వాతి స్లాట్లలో సామాన్య భక్తులకు దర్శనానికి ఎక్కువ సమయం కల్పించవచ్చని టీటీడీ భావిస్తోంది.

ఇదే కాకుండా.. వేసవి సెలవుల కాలంలో (మే 1 నుంచి జూలై 15వ తేదీ వరకు) వీఐపీ బ్రేక్ దర్శనాల విషయంలో ఇంకొన్ని మార్పులు చేశారు. ఈ నిర్దిష్ట సమయంలో.. కేవలం ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే వీఐపీలు స్వయంగా తిరుమలకు వచ్చి దర్శనం చేసుకోవాలనుకుంటే మాత్రమే వారికి బ్రేక్ దర్శనం కల్పించనున్నట్టు తెలిపారు. సిఫార్సు లేఖల ద్వారా వచ్చే వారికి ఈ కాలంలో బ్రేక్ దర్శన సౌకర్యం అందుబాటులో ఉండదని టీటీడీ స్పష్టం చేసినట్లు సమాచారం. ఎండాకాలంలో శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున, సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే.. ఈ నిర్ణయాల ముఖ్య ఉద్దేశ్యమని టీటీడీ వర్గాలు పేర్కొన్నాయి.

ఈ మార్పులను ముందుగా పరిశీలనాత్మకంగా అమలు చేసి, భక్తుల స్పందన, క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసిన అనంతరం తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. సామాన్య భక్తుల దృష్టిలో ఉంచుకుని టీటీడీ తీసుకుంటున్న నిర్ణయాలను పలువురు స్వాగతిస్తున్నారు.

# టైరు పేలి..

### సర్వీస్ రోడ్డుపైకి దూసుకుపోయి..

లావేరు : జాతీయ రహదారి తాళ్ళవలస వద్ద ఆదివారం పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. టెక్కలి నుంచి విశాఖ వైపు గ్రానైట్ లోడ్‌తో వెళ్తున్న లారీకి ముందు టైరు పేలడంతో రైన్‌గ్రేజ్ పైనుండి పక్కనే ఉన్న సర్వీస్ రోడ్డుపైకి దూసుకుపోయింది. ఆ సమయంలో సర్వీసు రోడ్డుపై ఎటువంటి వాహనాలు, ప్రయాణికుల రాకపోకులు లేకపోవడం పెను ప్రమాదం తప్పింది. దీంతో అటు వైపుగా వెళ్లే ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇలా రోడ్డుకు అడ్డంగా లారీ ఆగిపోవడంతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు తగలలేదు.



## జగ్గయ్యపేట జనసేన పార్టీ కార్యాలయం లో జరిగిన జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్స్ పంపిణి.





జగ్గయ్యపేట,27 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): జనసేన పార్టీ చేపట్టిన క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగస్వాములు అయిన క్రియా వాలంటీర్ లకు సభ్యత్వం కిట్ లను జగ్గయ్యపేట పట్టణం, విజయవాడ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ ప్రతినిధులు సమక్షంలో, వాలంటీర్లకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయ పార్టీల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకు మన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టారని తెలిపారు. సభ్యత్వంతో కార్యకర్తలకు జనసేన పార్టీలో గుర్తింపు, భరోసా ఉంటాయని అన్నారు. పవన్ కళ్యాణ్ పార్టీని ముందుకు తీసుకెళ్తూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. ఇప్పటికే 12 లక్షల సభ్యత్వాలతో జనసేన పార్టీ సంస్థాగతంగా బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉండే విధంగా పవన్ కళ్యాణ్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్సు పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ సభ్యత నమోదు ద్వారా ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు పరిహారంగా రూ. 5 లక్షల చెక్కులను పార్టీ ద్వారా అందజేసినట్లు తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమం నేరుగా కేంద్ర కార్యాలయ సిబ్బంది ద్వారా జరగడం హర్షణీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జనసేన పట్టణ, మండల నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, క్రియాశీలక వాలంటీర్లు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# చర్చిలో 11 ఏళ్ల బాలిక మృతి కేసులో బిగ్ ట్విస్ట్..

# చిన్నారి తల్లి, అమ్మమ్మ ఆత్మహత్య



విశాఖపట్నం జ్ఞానపురం చర్చిలో 11 ఏళ్ల బాలిక మృతి కేసులో బిగ్ ట్విస్ట్ వెలుగుచూసింది. అనుమానితులుగా ఉన్న చిన్నారి తల్లి, అమ్మమ్మ ఆత్మహత్య చేసుకుంది. పోలీస్ కేసులకు భయపడి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు భావిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా రాగోలు మండలం గూడెం గ్రామంలో ఆత్మహత్య చేసుకున్నారు. బావిలో విగతజీవులుగా పడి ఉన్న వారిని చూసి పోలీసులకు సమాచారం అందించారు.

కాగా.. ఇది 2025.. ప్రపంచం ఎంతో అడ్వాన్స్‌డ్‌గా మారిపోయింది. టెక్నాలజీ ఎంతో డెవలప్ అవుతోంది. అయినా సరే.. కొందరు జనాల్లో మార్పు రావట్లేదు. ఇంకా.. మూఢనమ్మకాలను పట్టుకొని వేలాడుతున్నారు. మంత్రాలను, చేతబడులను, క్షుద్ర పూజలను నమ్మి చాలా మంది డబ్బులు పోగొట్టుకుంటుంటే.. ఇంకొందరు అంతకంటే విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అసలు.. మంత్రాలకు అంత శక్తి ఉందా? ఈ పూజలని నమ్మితే అంతేనా?

**మంత్రం లేదు.. తంత్రం లేదు!**
**మాయ లేదు.. మర్మం లేదు.!**
**అంతా.. లాజిక్ లేని మ్యాజిక్కే!**

నమ్మారో.. ఇక అంతే! మీ పెట్టెల్లో దాచుకున్న డబ్బంతా పూజల పేరుతో దోచేస్తారు. మీ నమ్మకాన్ని.. ఫుల్లుగా క్యాష్ చేసుకుంటారు. చివరకు.. చిల్లి గవ్వ కూడా మిగలకుండా.. మీ జేబుకు చిల్లు పెట్టేస్తారు. మూఢ నమ్మకాల జాడ్యం ఇంకా మనుషుల్లో దాగే ఉంది. అది.. ఎప్పటికి పోతుందో.. వాటి నుంచి ఎప్పటికీ బయటపడతామో.. క్లారిటీ లేదు. కానీ.. మూఢ నమ్మకాలను మనల్ని తరతరాలుగా వెంటాడుతూనే ఉన్నాయ్. చేతబడులు, క్షుద్రపూజలు, మంత్రగాళ్లు.. ఏదో రకంగా మన బలహీనతల్ని క్యాష్ చేసుకుంటూనే ఉన్నారు. అయినా.. మంత్రాలకు చింతకాయలే రాలవు. అలాంటిది.. రోగాలు నయమవుతాయా? మాయలతో వైద్యం చేయలేరు. మర్మంతో.. రోగాలు నయం చేయలేరు.

**తరతరాలుగా వెంటాడుతున్న మూఢ నమ్మకాలు**

ఈ మంత్రం, తంత్రం లాంటివి అసలే లేవు. అవి.. మానసిక వ్యాధులను అసలే తగ్గించవు. నమ్మారో.. అడ్డంగా బుక్కైపోయినట్లే. మీ డబ్బులు గుంజేందుకు.. మీతో మూఢ నమ్మకంతో పబ్బం గడుపుకునేందుకు.. అదో విద్య మాత్రమే. అంతకుమించి మరొకటి లేదు. కూటికోసం కోటి విద్యలన్నట్లు.. మన మీద పడి బతికే బ్యాచ్‌లో ఈ మాయగాళ్లు, మంత్రగాళ్ల కేటగిరీ కూడా ఉంది. ఇందుకు చాలా ఎగ్జాంపుల్స్ ఉన్నాయి. ప్రతి పూట.. ఏదో ఒక చోట.. ఇలాంటివి బయటపడుతూనే ఉన్నాయి. మూఢ నమ్మకాల నమ్మితే బతుకులు చిత్తైపోతాయని గుర్తుచేస్తూనే ఉన్నాయి.

**విశాఖ జ్ఞానపురం చర్చిలో 11 ఏళ్ల బాలిక మృతి**

ఇటీవలే విశాఖలో జరిగిన ఘోరం.. మూఢనమ్మకాలు ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో చెప్పేందుకు ఓ ఎగ్జాంపుల్‌గా నిలిచింది. జ్ఞానపురం చర్చిలో.. 11 ఏళ్ల బాలిక చనిపోయింది. విజయనగరం జిల్లా డెంకాడకు చెందిన చిన్నారికి గాలి సోకిందని భావించి.. ఆమె తల్లి, అమ్మమ్మ ప్రార్థనలు చేయించేందుకు విశాఖలోని జ్ఞానపురంలో ఉన్న ఓ చర్చిలోని.. జీసస్ బలిపీఠానికి తీసుకెళ్లారు. ఈ ప్రార్థనల సమయంలోనే.. చిన్నారి పూర్ణ చంద్రిక చనిపోయింది. అక్కడున్న ఆనవాళ్ల ప్రకారం.. బాలిక ముఖాన్ని చున్నీతో చుట్టి, నోటిలో గుడ్డలు కుక్కినట్లు తెలుస్తోంది.

**ఆరోగ్యం కుదుటపడుతుందని తీసుకెళ్తే.. ప్రాణాలే పోయాయ్!**

దాంతో.. ఆ బాలిక మృతి అనుమానాస్పదంగా మారింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వార్త బయటకొచ్చాక.. రెండు తెలుగు రాష్ట్రాలు ఆశ్చర్యానికి గురయ్యాయి. ఆరోగ్యం కుదుటపడుతుందని చర్చికి తీసుకెళ్తే.. ఏకంగా ప్రాణాలే పోవడమేంటని అంతా షాకయ్యారు. కానీ.. ఇదేం కొత్త కాదు. మంత్రాలని నమ్ముకున్నోళ్లు బాగుపడినట్లు చరిత్రలో లేదు. ఇలాంటి దారుణాలు చాలానే ఉన్నాయి. అవన్నీ.. ఈ మధ్యకాలంలోనే జరిగాయి. అయినా.. జనంలో మార్పు రావట్లేదు.

**అనుమానితులుగా ఉన్న చిన్నారి తల్లి, అమ్మమ్మ ఆత్మహత్య**

తాజాగా ఈ కేసులో బిగ్ ట్విస్ట్ నెలకొంది.. చిన్నారి తల్లి, అమ్మమ్మ ఆత్మహత్య చేసుకున్నారు. బావిలో విగతజీవులుగా పడి ఉన్న వారిని చూసి.. పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు.. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

**మంత్రాలకే అన్నీ నయమైపోతే.. ఈ చదువులెందుకు?**

ఇంత టెక్నాలజీ యుగంలోనూ మూఢ నమ్మకాలతో మోసపోతున్నారు కొందరు అమాయకులు. దోషాల నుంచి విముక్తి చేస్తామని కొందరు.. డబ్బుపై అత్యాశతో మరికొందరు.. ఇలా నమ్మినవారిని నట్టేట ముంచుతున్నారు దొంగబాబాలు. జనం అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అందినకాడికి దోచేస్తున్నారు. అయినా.. మంత్రాలకే అన్నీ నయమైపోతే.. ఈ చదువులెందుకు? ఈ డాక్టర్లు ఎందుకు? ఇన్ని హాస్పిటల్స్ ఎందుకు? ఇంత ఖరీదైన చికిత్సలెందుకు? మంత్రమే అన్నింటిని మాయం చేస్తే.. మనుషులకు రోగాలే రావు. వైద్యమే అవసరం లేదు. ప్రతి ఒక్కరూ.. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించేస్తారు. కానీ.. అలా జరగట్లేదు. కొందరు మాత్రమే గుడ్డిగా ఈ మంత్రాలని, తంత్రాలని నమ్ముతున్నారు. వాళ్లే అడ్డంగా మోసపోతున్నారు.

# ఐఆర్ఎస్ కాదు.. ఐఏఎస్ నా కల!



కష్టేఫలి అన్నారు పెద్దలు.. ఆ మాటకు అచ్చు గుద్దినట్టు సరిపోతాడు ఈ చిత్రంలో కనిపి స్తున్న యువకుడు.. ఐఏఎస్ సాధించాలన్నది అతని కల. అయితే రెండు సార్లు తప్పినా ఒప్పుకోలేదు.. మూడో సారి ప్రయత్నించారు.. 274 ర్యాంక్ సాధించాడు.ఆదివారం స్వగ్రామం కొవ్వూరు చేరుకున్నాడు. ఈ మేరకు పలువురు అభినందనలు తెలిపారు. కొవ్వూరుకు చెందిన డి.జగదీశ్వరరావు విద్యుత్‌శాఖలో కొవ్వూరు పట్టణ ఏఈగా పనిచేస్తున్నారు.తల్లి దుర్గ గృహిణి. జగదీశ్వరరావు పెద్ద కుమారుడు సాయి సంతోష్ జర్మనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. చిన్నకుమారుడు దొమ్మేటి వినయ్ పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్ ఎన్ఐ టీలో బీటెక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. చిన్నతనం నుంచి సివిల్స్ సాధించాలనే కల ఉండడంతో సాఫ్ట్‌వేర్ వైపు చూడలేదు. బీటెక్ పట్టా అందుకున్న వెంటనే సివిల్స్ ప్రయత్నాలు ఆరంభించాడు. మూడు సార్లు ప్రయత్నం చేశాడు. 2022 తొలి ప్రయత్నంలో ప్రిలిమ్స్, మెయిన్స్‌లో అర్హత సాధించినా, ఇంటర్వ్యూలో స్వల్ప మార్కులతో చేజారిపోయింది.రెండో సారి అదే పరిస్థితి. మూడో సారి పొలిటికల్ సైన్సు అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ విభాగంలో ప్రయత్నించి 274వ ర్యాంకు సాధించాడు. ఈ ర్యాంక్‌కు ఐఆర్ఎస్ వస్తుందని.. ఐఏఎస్ సాధించాలనే నా కలను మరో ప్రయత్నంలో నెరవేర్చుకుంటానని తెలిపాడు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మద్దిపాటి సత్యనారాయణ, జొన్నలగడ్డ శ్రీనివాస్, ముళ్ళపూడి కాశీ విశ్వనాథ్, కొవ్వూరు రూరల్, గోపాలపురం విద్యుత్ శాఖ ఏఈలు సిహెచ్.శ్రీనివాసరావు, దూసనపూడి శ్రీనివాస్, జేఈ కె.వి.వి.సత్యనారాయణ, మొగళ్ళపు వెంకట్రావు తదితరులు అభినందనలు తెలిపారు.

# కేసీఆర్ స్ఫూర్తితో నియోజకవర్గంలో వెలుగులు నింపాలే...

- పదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించాం
- 16నెలలు గడిచినా 16పైసలు పని చేయని కాంగ్రెస్
- ప్రజలకు ప్రయోజనం చేకూర్చని మంత్రి పదవి
- ప్రతి ఒక్కరు రాజ్యాంగం...ఉద్యమాన్ని అర్థం చేసుకోవాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని ఏప్రిల్ 27 ( క్రాంతిన్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో మంథని నియోజకవర్గంలో వెలుగులు నింపేందుకు పార్టీ శ్రేణులు పనిచేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలివెళ్తున్న సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల ఎదురుగా బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఆయన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని, ఏ లక్ష్యం కోసమైతే ఆవిర్భవించిందో ఆ లక్ష్యాన్ని ముద్దాడి పదేండ్ల సుపరిపాలన అందించిందన్నారు. నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24ఏండ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్‌లో నిర్వహించే బారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు, కుటుంబసభ్యులు, సైనికులు తరలివెళ్తున్నట్లు చెప్పారు. బహిరంగ సభలో కేసీఆర్ మాటలు వినేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని, ఆయన మాటలతోనే నియోజకవర్గంలో మార్పు రావాలన్నారు. ఆనాడు మహనీయుల స్ఫూర్తితోనే ఉద్యమం కొనసాగిందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే ప్రత్యేక రాష్ట్రం సిద్దించిందన్నారు. అయితే నియోజకవర్గంలో మాత్రం ఆ మహనీయుడు అందించిన రాజ్యాంగం అమలు కావడం లేదన్నారు. ఒకే కుటుంబానికి 40ఏండ్లు అవకాశం ఇస్తే ఆ కుటుంబం బాగుపడుతుందే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతలేదని, కనీస వసతులు లేని నియోజకవర్గంగా మారిందన్నారు. ఏ ఉద్యమ స్ఫూర్తితో దేశానికి స్వాతంత్ర్యం, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ఇక్కడ మాత్రం స్వాతంత్ర్యం రాలేదన్నారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించామని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు గడుస్తున్న 16పైసల పని చేయలేదన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలకు మంత్రి పదవి ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చడం లేదని, అలంకారణ ప్రాయమేనని ఆయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం గురించి, ఉద్యమాల గురించి అర్థం అయితేనే నియోజవకర్గంలో పరిపాలన గురించి అర్థం అవుతుందని అన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ చేసే దిశా నిర్ధేశం నియోజకవర్గానికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. బహిరంగ సభకు వెళ్తున్నారని అనేక అడ్డంకులు ఇబ్బందులకు గురి చేశారని, పోస్టర్‌లు తొలగించడం, వాల్ రైటింగ్‌లు తీసేసినా ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా సభకు తరలివెళ్తున్నారని ఆయన స్పష్టం చేశారు.






# నామినేటెడ్ పదవుల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం ఇవ్వాలి

## - రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు

క్రాంతిన్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా బూత్ స్థాయిలో మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలి. - జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి. కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశానికి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీతారావు గారు ముఖ్య అతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం నేతలు కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది, అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సునీత రావు గారు మాట్లాడుతూ మహిళా సాధికారత సాధన కోసం శక్తి వంచన లేకుండా పోరాడాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని, మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో ప్రధానమంత్రి, రాష్ట్రపతి లాంటి ఉన్నతమైన స్థానాలలో మహిళలకు స్థానం కల్పించి ఘన చరిత్ర సృష్టించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కష్టపడ్డ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి జిల్లా స్థాయిలో వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఏఐసిసి సెక్రెటరీ




ఈ విశ్వనాథన్ గారిని కోరినారు.

ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు పలు మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ పార్టీ రథోత్సవ సభకి బయలుదేరిన 19వ వార్డు నాయకులు

పరకాల (ఏప్రిల్ 27 క్రాంతిన్యూస్): భారత రాష్ట్ర సమితి 25వ రజిత ఉత్సవ పురస్కరించుకుని జరిగే బహిరంగ సభకు పరకాల పట్టణం 19వ వార్డు నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు




సందర్భంగా మాట్లాడుతూ brs పార్టీ కెసిఆర్ నాయకత్వంలో పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు అవుతున్న ఈ తరుణంలో 25 సంవత్సరాల నా భారీ బహిరంగ సభకు తరలి వెళ్తున్నామన్నారు కార్యక్రమంలో వాడు ప్రధాన కార్యదర్శి ఏకు కార్తిక్ మహిళా నాయకురాలు బండి శ్రావణి ఏ కు కృష్ణవేణి వసంత మైనార్టీ నాయకులు సాదిక్ ఆధ్వర్యంలోపాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం భరోసా



పెద్దమందడి మండలంలోని పామిరెడ్డి పల్లి గ్రామంలో వీరయ్య పల్లి బోయ నడిపి బాలస్వామి మృతి చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మెగారెడ్డి ఆ కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అధర్యపడవద్దని సూచిస్తూ వారి అంత్యక్రియల కోసం 5000/- వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దయ్య మాజీ ఎంపీటీసీ ఇందిర లక్షమారెడ్డి, మధిర శ్రీశైలం చందు వెంకటయ్య కృష్ణ మన్యం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు తొర్రలో సారా

తిరుపతి జిల్లాలో డ్రోన్ల నిఘా పెరిగింది. తాజాగా చెట్టు తొర్రలో దాచి ఉంచిన సారా గుట్టును డ్రోన్ రట్టు చేసింది. ఎర్రావారిపాలెం, భాకరాపేట, తలకోన, వేములవాడ, గ్రామాల పరిధిలో ఇటీవల నాటుసారా తయారీ ఎక్కువగా ఉంది. నాటుసారాను తయారుచేసి వివిధ ప్రాంతాల్లో దాచి.. రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. పోలీసులు ఎన్నిసార్లు తనిఖీలు చేపట్టినా ఇలా దాచి ఉంచిన సారాను పట్టుకోలేని పరిస్థితి. చెట్లు చాటున సారా తయారు చేసి.. చెట్టు తొర్రల్లో దాచిన ముఠాను గుర్తించడం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది. భాకరాపేట సీఐ ఇమ్రాన్‌భాషా ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీసులు డ్రోన్ నిఘా పెట్టారు. ఎర్రావారిపాల్లెం మండలం వేములవాడ గ్రామం, తలకోన వాటర్ కెనాల్, భాకరాపేట,తో పాటు దాదాపు 25 ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేసి అనుమానం వున్న ప్రతి ప్రాంతాన్ని నిశితంగా తనిఖీ చేశారు. దీనికోసం ప్రత్యేక బృందం సీఐ వినోద్‌కుమార్ డ్రోన్ అందించిన ఫొటోల ఆధారంగా సారా తయారు చేసి దాచి వుంచిన స్థలాలను కనుగొన్నారు. అక్కడకు చేరుకుని చెట్ల తొర్రల్లో దాచి వుంచిన 14 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.



# వరంగల్ రజాతోత్సవ సభకు తరలివెళ్లిన అల్వల బీఆర్ఎస్ శ్రేణులు




వనపర్తి ప్రతినిధి, 27 ఏప్రిల్, ( క్రాంతిన్యూస్): పెద్దమందడి మండలం అల్వల గ్రామం నుండి మాజీ సర్పంచ్ రాజామహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. గ్రామంలో బీఆర్ఎస్ జండాను ఎగరవేసి నాయకులు వరంగల్ సభకు తరలి వెళ్లడం జరిగింది. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎంపి రావుల చంద్ర శేఖర్ రెడ్డి ఆదేశల మేరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు సభకు వెళుతున్నట్టు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా, ఉద్యమ పార్టీగా 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజలందరూ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు అన్ని రాజమహేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, తిమ్మారెడ్డి, చిన్న బాల్ రెడ్డి, బాల్ రెడ్డి, బాల కృష్ణయ్య యాదవ్, పెద్ద బాల్ రెడ్డి, గట్టన్న వెంకట్ రాములు, కృష్ణయ్య యాదవ్, చిన్న అంజన్న, మానేపురెడ్డి, శేఖర్, మోహన్, కొండన్న యాదవ్, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మామిడి ఆకులతో ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా..?

హెల్త్ న్యూస్ ,27ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్దకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లే కాదు, మామిడి ఆకులు కూడా మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.

షుగర్ పూర్తిగా మాయం..

డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసే సదుపాయం లేని వారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్ని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

చర్మ సమస్యలకు..

మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి. అనంతరం ఆ పొడిని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని రాత్రి పూట మొటిమలపై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15-20 నిమిషాలు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం అందంగా కనిపిస్తుంది.

జుట్టు పెరిగేందుకు..

మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.



ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి. ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. గొంతులో గరగర, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

# సర్వ రోగ నివారిణి.. తిప్పతీగ..

హెల్త్ న్యూస్ ,27ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మన చుట్టూ పరిసరాల్లో తీగ జాతికి చెందిన మొక్కలను మనం చాలానే చూస్తుంటాం. అయితే వాటిల్లో కొన్ని ఔషధ గుణాలు ఉండే మొక్కలు కూడా ఉంటాయి. వాటి గురించి చాలా మందికి తెలియదు. అలాంటి తీగ జాతికి చెందిన ఔషధ మొక్కల్లో తిప్పతీగ కూడా ఒకటి. ఇది మన చుట్టూ పరిసరాల్లోనే పెరుగుతుంది. కానీ దీన్ని చాలా మంది అంతగా గమనించి ఉండరు. ఈ మొక్క వెడల్పైన ఆకులను కలిగి ఉంటుంది. తీగ కాండం లావుగా ఉంటుంది. దీన్ని చాలా సులభంగా గుర్తు పట్టవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మొక్క ఎక్కువగా కనిపిస్తుంది. తిప్పతీగకు ఆయుర్వేదంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. దీన్ని అనేక ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. తిప్పతీగను ఉపయోగించి అనేక వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చు.



డయాబెటిస్ ఉన్నవారికి వరం..

ఒక టీస్పూన్ మోతాదులో తిప్ప తీగ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు సేవిస్తుండాలి. ఇలా చేస్తుంటే కొద్ది రోజుల్లోనే షుగర్ లెవల్స్ పూర్తిగా తగ్గిపోతాయి. డయాబెటిస్ పూర్తిగా అదుపులోకి వస్తుంది. మధుమేహం ఉన్నవారికి తిప్పతీగ ఎంతో మేలు చేస్తుంది. తిప్పతీగను మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ఇది చాలా త్వరగా పెరుగుతుంది. తిప్పతీగ ఆకులను ఎప్పటికప్పుడు సేకరించి జ్యూస్ చేసుకుని తాగితే మేలు జరుగుతుంది. తిప్పతీగ జ్యూస్‌ను అర టీస్పూన్ మోతాదులో రోజుకు 2 సార్లు భోజనం చేసిన అనంతరం ఉదయం, సాయంత్రం సేవిస్తుండాలి. దీంతో జ్వరం తగ్గుతుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఒళ్లు నొప్పులు తగ్గిపోయి మళ్లీ యాక్టివ్‌గా మారుతారు.

ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ..

ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు తిప్ప తీగ జ్యూస్‌ను రోజూ తాగితే ఎంతో మేలు జరుగుతుంది. అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తగ్గించే శక్తి తిప్పతీగకు ఉంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. కనుక తిప్పతీగ అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తగ్గించగలదు. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి బయట పడవచ్చు. అంటు రోగాలు మన దరి చేరకుండా ఉంటాయి. తిప్పతీగ జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి ఉండదు. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపులో మంట సైతం తగ్గిపోతుంది.

జాగ్రత్త అవసరం..

తిప్పతీగ జ్యూస్‌ను పావు టీస్పూన్ మోతాదులో రోజూ రాత్రి పూట నిద్రకు ముందు సేవిస్తుండాలి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఇలా తిప్పతీగ మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. అయితే తిప్పతీగ మనకు ప్రకృతిలో సహజంగానే లభిస్తుంది. కనుక దీని జ్యూస్‌ను కొనాల్సిన పనిలేదు. ఈ మొక్క అందుబాటులో లేదు అనుకున్న వారు దీని జ్యూస్‌ను కొని ఉపయోగించవచ్చు. అలాగే తిప్పతీగ ఆకుల పొడి కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది. తిప్పతీగ కొందరికి పడదు. అలర్జీలను కలిగిస్తుంది. అలాగే కొందరికి విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక తిప్పతీగను వాడే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం.

# నెయ్యి ఆరోగ్య ప్రయోజనాలు

హెల్త్ న్యూస్ ,27ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): దేశవాళీ ఆవు పాల నుండి స్థానిక పద్ధతిలో మట్టి కుండలో తయారుచేసిన అత్యుత్తమ నాణ్యత గల నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అవేమిటో తెలుసుకుందాము.ఈ నెయ్యి తినడం వల్ల జుట్టు పొడవుగా, ఒత్తుగా మారుతుంది.
ఈ నెయ్యిని తీసుకోవడం వల్ల ముఖం చర్మం మెరిసిపోతుంది.ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది.కళ్ల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఈ నెయ్యి కీలకంగా వుంటుంది.ఇది శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తుంది.ఈ నెయ్యిని మితంగా తీసుకుంటే గుండెకు మంచిదని భావిస్తారు.ఈ ఆవు నెయ్యిని తినడం వల్ల కాలేయం ఆరోగ్యంగా, బలంగా తయారవుతుంది.మానసిక సమస్యలతో సతమతమయ్యేవారు దేశవాళీ నెయ్యిని తింటే మేలు జరుగుతుంది.



## శ్రీలంకను చిత్తు చేసిన టీమిండియా..

స్పోర్ట్స్ న్యూస్ ,27ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసింది. ఈ సిరీస్‌లో భాగంగా ఆదివారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది.



వర్షం కారణంగా ఈ మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ దిగిన శ్రీలంక 38.1 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. ఇండియన్ స్పిన్నర్ స్నేహ్ రాణా మూడు వికెట్లు పడగొట్టి లంక పతనాన్ని శాసించింది. ఆమెతో పాటు దీప్తి శర్మ, నల్లపు రెడ్డి చరణి తలా రెండు వికెట్లు సాధించారు.

లంక బ్యాటర్లలో హసనీ పెరీరా(30) టాప్ స్కోరర్‌గా నిలవగా.. కవిషా దిల్హారి(25), సంజీవనీ(22) రాణించారు. కెప్టెన్ ఆతపట్టు(7)తో సహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. అనంతరం 148 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 29.4 ఓవర్లలో చేధించింది.


భారత బ్యాటర్లలో ప్రతీక రావల్(50 నాటౌట్) హాఫ్ సెంచరీతో మెరవగా.. మంధాన(43), డియోల్(48 నాటౌట్) రాణించారు. శ్రీలంక బౌలర్లలో రణవీర ఒక్క వికెట్ సాధించారు. టీమిండియా తమ తదుపరి మ్యాచ్‌లో ఏప్రిల్ 29న కొలంబో వేదికగా దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

## గురువును దాటేసిన యార్కర్‌కింగ్..
## ఐపీఎల్‌లో ఆల్‌టైమ్ రికార్డు

స్పోర్ట్స్ న్యూస్ ,27ఏప్రిల్ (టీజీ 24):ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆలస్యంగా అడుగుపెట్టిన జస్ప్రీత్ బుమ్రా రికార్డులు బద్ధలు కొడుతున్నాడు. యార్కర్లతో బెంబేలెత్తిస్తున్న ఈ స్పీడ్‌స్టర్ ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పాడు. తనకు మెంటార్, గురువు అయిన లసిత్ మలింగ ను వెనక్కి నెట్టాడీ పేస్ గుర్రం. తద్వారా ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక వికెట్ల వీరుడిగా నిలిచాడు. వాంఖడేలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బుమ్రా ఈ ఫీట్ సాధించాడు. లక్నో ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్‌ను ఔట్ చేసి.. 171 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, మలింగ రెండో స్థానానికి పడిపోయాడు. తన వైవిధ్యమైన బౌలింగ్ యాక్షన్‌తో బ్యాటర్లను వణికించే బుమ్రా 2013 నుంచి నుంచి ముంబైకి ఆడుతున్నాడు. మలింగతో కలిసి ఆడిన ఈ పేసర్ ఇప్పుడు అతడి రికార్డును బ్రేక్ చేశాడు.

ఐపీఎల్‌లో ముంబైకి ఆడిన బౌలర్లలో అత్యధిక వికెట్లు తీసిన వాళ్లలో స్పిన్నర్ హర్భజన్ సింగ్, కరీబియన్ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్‌లు ఉన్నారు. ప్రస్తుతం కెప్టెన్‌గా ఉన్న హార్దిక్ పాండ్యా సైతం ముంబై తరఫున 60కి పైగా వికెట్లు పడగొట్టాడు.

1. జస్ప్రీత్ బుమ్రా - 171 వికెట్లు



2. లసిత్ మలింగ -170 వికెట్లు
3. హర్భజన్ సింగ్ 127 వికెట్లు
4. మిచెల్ మెక్‌క్లెనగన్ 71 వికెట్లు
5. కీరన్ పొలార్డ్ 69 వికెట్లు
6. హార్దిక్ పాండ్యా 65 వికెట్లు

## లక్నో నడ్డివిరిచిన బుమ్రా.. రెండో
## స్థానానికి దూసుకొచ్చిన ముంబై

స్పోర్ట్స్ న్యూస్ ,27ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆలస్యంగా పుంజుకున్న ముంబై ఇండియన్స్ జోరు కొనసాగిస్తోంది. వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ పోటీదారుగా మారిన ముంబై.. వాంఖడేలో లక్నో సూపర్ జెయింట్స్ ను 54 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తొలుత ఓపెనర్ రియాన్ రికెల్టన్(58), సూర్యకుమార్ యాదవ్(54)ల మెరుపులతో భారీ స్కోర్ చేసిన ముంబై.. ఆ తర్వాత ప్రత్యర్థిని 161కే ఆలౌట్ చేసింది. పేసర్ జస్ప్రీత్ బుమ్రా(4-22) తన పేస్ పవర్ చూపిస్తూ లక్నో మిడిలార్డర్ కుప్పకూల్చాడు. దాంతో, పరుగులు తేడాతో గెలుపొందిన హార్దిక్ పాండ్యా సేన ఆరో విక్టరీ ఖాతాలో వేసుకుంది.



ఐపీఎల్‌లో ఐదుసార్లు ట్రోఫీని ఒడిసి పట్టిన ముంబై ఇండియన్స్ దుమ్మురేపుతోంది. ఆల్‌రౌండ్ షోతో అదరగొడుతూ వరుసగా ఐదో విజయంతో ప్లే ఆఫ్స్ రేసును ఆసక్తికరంగా మార్చేసింది. ఆదివారం వాంఖడేలో 215 స్కోర్ కొట్టి.. లక్నో సూపర్ జెయింట్స్‌ను భయపెట్టిన ముంబై.. ఆపై బుమ్రా(4-22), బౌల్ట్(3-20) రాణించడంతో జయభేరి మోగించింది.

పూరన్, బదొని రాణించినా

ముంబై నిర్దేశించిన 216 పరుగుల ఛేదనలో లక్నోకు శుభారంభం లభించలేదు. ధాటిగా ఆడారు. బౌల్ట్ వేసిన తొలి ఓవర్లో రెండు ఫోర్లు బాదిన ఎడెన్ మర్క్‌రమ్(9) .. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పెద్ద షాట్‌కు యత్నించి వెనుదిరిగాడు. 18 పరుగుల వద్ద మొదటి వికెట్ పడినా లక్నో స్కోర్ వేగం తగ్గలేదు. నికోలస్ పూరన్(27) తన మార్క్ విధ్వంసాన్ని కొనసాగించాడు. దీపక్ చాహర్ వేసిన 6వ ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లతో చెలరేగాడు. దాంతో, లక్నో వికెట్ నష్టానికి 60 పరుగులు స్కోర్ చేసింది. కానీ, ఆ తర్వాత బంతి అందుకున్న విల్ జాక్స్(2-18) డేంజరస్ పూరన్, పంత్(4)లను పెవిలియన్ చేర్చాడు.

వరుసగా రెండు కీలక వికెట్లు పడిన లక్నోను ఆయుష్ బదొని(35), మార్ష్(34)లు ఆదుకున్నారు. అయితే.. మార్ష్‌ను ఔట్ చేసిఈ జోడీని విడదీసిన బౌల్ట్ లక్నోను కష్టాల్లోకి నెట్టాడు. బౌల్ట్ బౌలింగ్‌లో జాక్స్‌కు సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు ఆయుష్. ఆ కాసేపటికే ఇంప్యాక్ట్ ప్లేయర్ డేవిడ్ మిల్లర్(24)ను బుమ్రా డగౌట్‌కు పంపాడు.

అబ్దుల్ సమద్(2)ను బౌల్డ్ చేసి నాలుగో వికెట్ సాధించాడు బుమ్రా. అంతే.. అక్కడితో లక్నో ఓటమి ఖరారైంది. బౌల్ట్ 20వ ఓవర్లో దిగ్వేశ్ రథీని బౌల్డ్ చేయడంతో లక్నో 161కే ఆలౌటయ్యింది. దాంతో, 54 పరుగులతో గెలుపొందిన ముంబై పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది.

రికెల్టన్, సూర్య విధ్వంసం

వాంఖడేలో ముంబై ఇండియన్స్ బ్యాటర్లు వీరకొట్టుడు కొట్టారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను ఉతికేస్తూ ఓపెనర్ రియాన్ రికెల్టన్(58) హాఫ్ సెంచరీతో మెరుపు ఆరంభం ఇవ్వగా.. 10 ఓవర్లకే ముంబై స్కోర్ 105కు చేరింది. అయితే.. లక్నో బౌలర్లు పుంజుకొని వరుసగా వికెట్లు తీసినా.. సూర్యకుమార్ యాదవ్(54) తనవైన షాట్లతో అలరించాడు. ఆఖర్లో నమన్ ధీర్(25 నాటౌట్), కార్బిన్ బాష్(20)లు ధనాధన్ ఆడి ముంబై స్కోర్ 200 దాటించారు. అవేశ్ ఖాన్ వేసిన 20వ ఓవర్లో ఆఖరి బంతిని నమన్ స్టాండ్స్‌లోకి పంపాడు. దాంతో, ముంబై జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది.

## ధోని ఇంకో సీజన్ కూడా ఆడతాడు..!

స్పోర్ట్స్ న్యూస్ ,27ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఫైవ్ టైమ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఈ సీజన్‌లో ఆ జట్టు ఆడిన 9 మ్యాచ్‌ల్లో కేవలం? రెండే విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో చిట్టచివరి స్థానంలో కొనసాగుతుంది. ఈ సీజన్‌లో సీఎస్‌కే అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నప్పటికీ.. అది ఆచరణలో సాధ్యం కాకపోవచ్చు. ఆ జట్టు తదుపరి ఆడబోయే ఐదు మ్యాచ్‌ల్లో భారీ తేడాతో గెలవాలి. అయినా సీఎస్‌కే భవితవ్యం ఇతర జట్ల జయాపజయాలపై ఆధారపడి ఉంటుంది.

ఈ సీజన్‌లో సీఎస్‌కే దుస్థితికి జట్టు ఎంపికే ప్రధాన కారణమన్నది బహిరంగ రహస్యం. మెగా వేలంలో సీఎస్‌కే యాజమాన్యం రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శ?ంకర్, రవిచంద్రన్ అశ్విన్ లాంటి ఔట్ డేటెడ్ ఆటగాళ్లను ఎంపిక చేసుకుని మూల్యం చెల్లించుకుంది. జట్టులో ఒక్క విధ్వంసకర బ్యాటర్ ఉండేలా కూడా జాగ్రత్త పడలేదు. బౌలింగ్ విభాగంలో పర్వాలేదనిపిస్తున్నా ప్రతి మ్యాచ్‌లో వారిని నుంచే ఆశించడం? అత్యాశ అవుతుంది.

ఈ సీజన్‌లో సీఎస్‌కే పేలవ ప్రదర్శనల నేపథ్యంలో ఆ జట్టు తాతాల్కిక సారధి ఎంఎస్ ధోని భవితవ్యంపై కూడా మరోసారి చర్చ మొదలైంది. ధోని కాస్తో కూస్తో ఫామ్‌లో ఉన్నప్పుడే హుందాగా తప్పుకుని ఉంటే బాగుండేదని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. వయసు మీద పడటంతో ధోని తన పాత్రకు అస్సలు న్యాయం చేయలేకపోతున్నాడని విశ్లేషకులు వాదిస్తున్నారు.

ఐపీఎల్‌లో సీఎస్‌కే మరియు ధోని భవితవ్యంపై చిన్న తలా సురేశ్ రైనా స్పందించాడు. జతిన్ సప్రుతో చాట్‌లో మాట్లాడుతూ.. ధోని కనీసం ఇంకో సీజన్ ఆడతారని విశ్వాసం వ్యక్తం చేశాడు. సీఎస్‌కే వచ్చే సీజన్‌లో మెరుగైన ప్రణాళికతో ముందుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.


ధోని తన బ్రాండ్ మరియు అభిమానుల కోసమే క్రికెట్ ఆడుతున్నాడని అన్నాడు. 43 ఏళ్ల వయసులోనూ బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌తో పాటు కెప్టెన్సీ బాధ్యతలు కూడా మోస్తూ సీఎస్‌కే కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాడని తెలిపాడు. ధోని ఒక్కడే అన్ని బాధ్యతలను మోస్తుంటే మిగతా పది మంది ఆటగాళ్ళు ఏం? చేస్తున్నారని ప్రశ్నించాడు.



జట్టు ఎంపికలో ధోనిదే తది నిర్ణయం అన్న ప్రచారాన్ని కొట్టి పారేశాడు. పలానా ఆటగాడితో కొనసాగాలా వద్దా అన్న దానిపై మాత్రం ధోనికి కాల్ రావచ్చని తెలిపాడు. తనకు తెలిసి జట్టు ఎంపిక ప్రక్రియలో ధోని ఎప్పుడూ పాల్గొనలేదని స్పష్టం చేశాడు. ఎంపిక ప్రక్రియ మొత్తాన్ని సీఎస్‌కే కోర్ గ్రూప్ పర్యవేక్షిస్తుందని తెలిపాడు. ఒకవేళ కోర్ గ్రూప్ ధోనిని తన అభిప్రాయాన్ని వెల్లడించమని అడిగినా అతను నలుగురైదుగురు ఆటగాళ్ల పేర్లను సూచించి ఉండవచ్చని తెలిపాడు.

# ప్రాజెక్ట్ కోసం వెళ్తే.. దుస్తులు తొలగించమన్నాడు..:

## దర్శకుడిపై నటి ఆరోపణలు



క్రాంతిన్యూస్ : బాలీవుడ్ దర్శకుడు సాజిద్ ఖాన్ తనతో అభ్యంతరకరంగా మాట్లాడారని హిందీ సీరియల్ నటి నవీనా బోలే ఆరోపించారు. ఒక ప్రాజెక్ట్ కోసం కొన్నేళ్ల క్రితం ఆయన్ని కలిశానని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఆయన ప్రవర్తన వల్ల తాను ఎంతో ఇబ్బందిపడ్డానని తెలిపారు. మహిళలతో ఆయన ప్రవర్తన అమర్యాదకరంగా ఉంటుందని ఆరోపించారు. ఆ సంఘటనను తాను ఎప్పటికీ మర్చిపోనని చెప్పారు.

"2004-06 మధ్య కాలంలో ఓ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పని మీద దర్శకుడు సాజిద్ ఖాన్ నుంచి నాకు పిలుపు వచ్చింది. ఎంతో ఆనందంతో ఆయన్ని కలిశా. కానీ, కలిసిన తర్వాతే అర్థమైంది ఆయన ఎలాంటి వాడో. మహిళలను గౌరవించడం ఆయనకు తెలియదు. ప్రాజెక్ట్ చర్చల కోసం ఆఫీస్‌కు వెళ్తే దుస్తులు తొలగించి కూర్చోమంటూ అసభ్యంగా మాట్లాడాడు. ఆయన ఏం అంటున్నాడో ఒక్క నిమిషం నాకు అర్థం కాలేదు. ఆరోజు నాతోపాటు వేరే స్నేహితులు కూడా వచ్చారు. నాకోసం వాళ్లు ఎదురుచూస్తున్నారని.. ఇంటికి వెళ్లి వచ్చేస్తానని చెప్పి అక్కడి నుంచి బయటకు వచ్చేశా. ఆ తర్వాత ఆయన నాకు వరుస ఫోన్ కాల్స్ చేశారు. ఎక్కడ ఉన్నావు? ఎంత దూరం వచ్చావు? అని సందేశాలు పంపాడు. కానీ, నేను రెస్పాండ్ కాలేదు. ఆ సంఘటన తర్వాత మళ్లీ ఆయన్ని కలవకూడదని నిర్ణయించుకున్నా" అని ఆరోపించారు.

బాలీవుడ్‌లో తెరకెక్కిన 'హే బేబీ', 'హౌస్‌ఫుల్', 'హౌస్‌ఫుల్ 2', 'హిమ్మత్‌వాలా' వంటి చిత్రాలను సాజిద్ రూపొందించారు. పలు టెలివిజన్ కార్యక్రమాలకు ఆయన హోస్ట్‌గా వ్యవహరించారు. మోడల్‌గా కెరీర్ ఆరంభించిన నవీనా.. పలు హిందీ సీరియల్స్‌లో యాక్ట్ చేశారు

# తెరపై నటులు కాదు.. పాత్రలే కనిపిస్తున్నాయి!



క్రాంతిన్యూస్ : దర్శకుడు త్రినాథరావు నక్కిన నిర్మాణంలో ఇంద్రరామ్ హీరోగా రూపొందిన చిత్రం 'చౌర్య పాఠం'. నిఖిల్ గొల్లమారి దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లో గ్రాటిట్యూడ్ మీట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మాత త్రినాథరావు మాట్లాడుతూ.. "ఇది చిన్న సినిమా. 150థియేటర్లలో విడుదల చేశాం. అందుకే మౌత్ టాక్ కాస్త నెమ్మదిగా పెరుగుతోంది. ప్రస్తుతం ఈ చిత్ర వసూళ్లు రోజు రోజుకీ రెట్టింపవుతున్నాయి. మా టీమ్‌తో కొన్ని థియేటర్స్‌కు వెళ్లాను. ప్రేక్షకులు సినిమాని ఆద్యంతం ఎంజాయ్ చేస్తున్నారు. కొత్త వాళ్లైనా సరే అద్భుతంగా చేశారని.. తెరపై యాక్టర్స్ కాకుండా పాత్రలే కనిపిస్తున్నాయని ప్రశంసిస్తున్నారు. దీనికి అసలు రివ్యూలే రాయరనుకున్నా. అలాంటిది మంచి రివ్యూలు ఇచ్చినందుకు ఆనందంగా ఉంది" అన్నారు.

"మేము చాలా విభిన్నమైన చిత్రం చేశాం. ప్రేక్షకులు దీన్ని ఆద్యంతం ఆస్వాదిస్తున్నారు. నాకీ అవకాశమిచ్చిన దర్శకుడు, చిత్ర నిర్మాతలకు కృతజ్ఞతలు" అన్నారు హీరో ఇంద్రరామ్. దర్శకుడు నిఖిల్ మాట్లాడుతూ.. "ఇది చాలా మంచి సినిమా. తప్పకుండా థియేటర్స్‌లో చూసి ఆస్వాదించండి" అన్నారు. ఈ కార్యక్రమంలో దేవ్ జాండ్, క్రిష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో నాని 'హిట్-3' టికెట్ ధరల పెంపు.?



క్రాంతిన్యూస్ : నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా టికెట్ ధరలను పెంచినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. తెలంగాణలో టికెట్ ధరలకు అవకాశం లేకపోగా.. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సినిమా టికెట్ రేట్లు పెంపునకు ప్రభుత్వం కూడా అనుమతినిచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ మూవీ టికెట్లను రూ.50 నుంచి రూ.75 వరకు పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇవ్వనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. కాగా దీనిపై చిత్రబృందంతో పాటు ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

# అతను నా మాట మాత్రమే వింటాడు!



క్రాంతిన్యూస్ : 'కేజీఎఫ్' ఫ్రాంఛైజీ చిత్రాలతో యువతలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది కన్నడ భామ శ్రీనిధి శెట్టి. ఆమె నాని సరసన కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్-3' మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. శైలేష్ కొలను దర్శకుడు. ఈ సందర్భంగా శనివారం శ్రీనిధి శెట్టి పాత్రికేయులతో ముచ్చటించింది. 'హిట్-3'లో తాను మృదుల అనే పాత్రలో కనిపిస్తానని, స్వతంత్ర భావాలున్న యువతిగా తన పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని చెప్పింది.

సినిమాలో నాని పోషించిన అర్జున్ సర్కార్ క్యారెక్టర్ ఎంత ఇంటెన్స్‌గా ఉంటుందో ట్రైలర్‌లో చూశారు. ఆయన పాత్రకు పూర్తి భిన్నంగా మృదుల కనిపిస్తుంది. అయితే అర్జున్ సర్కార్..మృదుల మాట తప్పితే ఇంకెవరి మాట వినడు. అలా ఎందుకో చేస్తాడో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే' అని తెలిపింది.

ఈ సినిమా కోసం తెలుగులో సొంతంగా డబ్బింగ్ చెప్పానని, అచ్చ తెలుగు అమ్మాయిలా ఎలాంటి ఉచ్చారణ దోషాలు లేకుండా డబ్బింగ్ పర్‌ఫెక్ట్‌గా వచ్చిందని శ్రీనిధి శెట్టి పేర్కొంది. 'కేజీఎఫ్-3' గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ 'ఈ సినిమాలో నేను నటిస్తున్నానా? లేదా? అనే విషయం ఇప్పుడే చెప్పలేను. కొంతకాలం నిరీక్షించాల్సిందే.

హిందీ 'రామాయణ' చిత్రంలో సీత క్యారెక్టర్‌ను నేను తిరస్కరించానని వార్తలొచ్చాయి. అవన్నీ అబద్ధం. అంత గొప్ప పాత్రను రిజెక్ట్ చేసే స్థాయి నాది కాదు. అయితే ఆ సినిమా కోసం ఆడిషన్ మాత్రం ఇచ్చాను. ఆ తర్వాత వాళ్ల నుంచి ఎలాంటి పిలుపు రాలేదు. సాయిపల్లవిని సీత పాత్ర కోసం ఎంపిక చేశారు' అని శ్రీనిధి శెట్టి తెలిపింది.



# వేవ్స్‌లో 'రామాయణ' ఫస్ట్‌లుక్?

క్రాంతిన్యూస్ : కెరీర్ ఆరంభం నుంచే కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకుంటూ ప్రేక్షకులకు చేరువయిన సాయిపల్లవి.. త్వరలో సీతగా తెరపైకి రావడానికి సన్నద్ధమవుతోంది. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'రామాయణ'. నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ వీడియోను మరికొన్ని రోజుల్లో మొదలు కానున్న 'వేవ్స్' సమ్మిట్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. "ఈ ఏడాది శ్రీరామనవమికే ఈ సినిమాకు సంబంధించిన ఓ వీడియోను విడుదల చేయాలని అనుకుంది చిత్రబృందం. కానీ అనుకోని కారణాలతో అది జరగలేదు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీర్చిదిద్దుతున్న 'రామాయణ' పరిచయ వీడియోను ప్రదర్శించేందుకు వేవ్స్ సమ్మిట్ సరైన వేదిక అని నిర్ణయించుకున్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇందులో హీరో యశ్.. రావణుడి పాత్రలో కనిపించనున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com